సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...
మంగళవారం 11 ఫిబ్రవరి 2025 , పేజీలు 04
అదిలాబాద్ - మంచిర్యాల




ప్రతి దినపత్రిక
సూర్య
www.suryaa.com
★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్


## అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ఆధునిక శిక్షణ

### - రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐ.టి.ఐ.)లతో పాటు నూతనంగా ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఎ.టి.సి.) ద్వారా ఆధునీక సాంకేతికత కలిగిన శిక్షణ అందించేందుకు ప్రత్యేక



చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ప్రాంగణంలో నిర్మిస్తున్న ఎ.టి.సి. సెంటర్, ఐ.టి.ఐ. కళాశాలను ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ శాఖ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఉపాధి శిక్షణ సంస్థ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ సీతారామయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపల్ రమేష్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న ఐ.టి.ఐ. కళాశాలలతో పాటు ఆధునిక సాంకేతికత కలిగిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎ.టి.సి. సెంటర్ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల, నస్పూర్ మండలాల తహశిల్దార్లు రఫతుల్లా, శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### పరిసరాలను

## పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ - ఈ నెల 10 నుండి 15 వరకు ప్రత్యేక పరిశుద్య కార్యక్రమాలు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన పారిశు ధ్యం, పచ్చదనం పెంపొందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో కలెక్టర్ పర్యటించి, నిర్వహిస్తున్న



పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 10నుంచి ఈ నెల 15వ తేదీ వరకు జిల్లాలో ప్రత్యేక పారిశు ధ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వార్డుల్లో మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు మురికి కాలువలను శుభ్రం చేసిన తర్వాత ఆయా వార్డులోని ప్రజలతో సంబంధిత రిజిస్టర్ లో సంతకాన్ని తీసుకోవాలన్నారు. ( మిగితా..2లో )

---

## గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలి

### - మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని క్యాతన్పల్లి మున్సిపల్ పరిధిలో ఈ నెల 14 నుండి 16వ తేదీ వరకు జరుగనున్న గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ఘనంగా నిర్వహించాలని మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో బెల్లంపల్లి ఎ.సి.పి.ఎ.రవికుమార్, మందమర్రి తహశిల్దార్ సతీష్కుమార్, క్యాతన్పల్లి మున్సిపల్ కమీషనర్ రాజు, మందమర్రి సి.ఐ. కె. శశిధర్రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్రెడ్డి, ఆదివాసీ సంఘ నాయకులు, జాతర కమిటీ ప్రతినిధులతో జాతర నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజస్వ మండల అధికారి మాట్లాడుతూ ఈ నెల 14 నుండ 16వ తేదీ వరకు జరుగనున్న గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్ ఆధ్వర్యంలో పారిశుధ్యం, త్రాగునీరు, రోడ్ల మరమ్మత్తు చర్యలు నిర్వహించాలని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు



జరుగకుండా అప్రమత్తంగా ఉంటూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు భోజన ఏర్పాట్లు చేయాలని, అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనతో పాటు మున్సిపల్ శాఖ సమన్వయంతో పార్కింగ్ నిర్వహణ చేయాలని తెలిపారు. వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించాలని, అత్యవసర వైద్య సేవల నిమిత్తం అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని, అటవీ ప్రాంతం అయినందున యాంటీ వెనం ఇంజక్షన్ను అందుబాటులో ఉంచాలని, సి.పి.ఆర్. బృందం ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణపై పోలీసు శాఖ అధికారులు పర్యవేక్షించాలని, ప్రముఖుల సందర్శనకు అనుగుణంగా తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఆదివాసీ సంఘాల నాయకులు, జాతర కమిటీ ప్రతినిధులు అధికార యంత్రాంగానికి సహకరిస్తూ జాతర ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగే విధంగా సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### ఎం.ఎల్ సి. ఎన్నికల ప్రక్రియ

## పారదర్శకంగా నిర్వహించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్,10 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

శాసనమండలి నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్ ఎల్ సి ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రక్రియ



సజావుగా సాగేలా పర్యవేక్షించాలని, ప్రిసైడింగ్ అధికారి డైరీ పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. టెండర్ ఓట్ చాలెంజ్ ఓటులో ప్రతి కవర్ పై అవగాహన పెంచుకోవాలని, అదనపు పోలింగ్ అధికారి, పోలింగ్ క్లర్కులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలని, ఉపయోగించిన బ్యాలెట్ పేపర్లు, ఉపయోగించని బ్యాలెట్ పేపర్ల వివరాలు నమోదు చేయాలని, వ్యాలెట్ పేపర్లు వరుస సంఖ్యలో ఉండేలా చూడాలని తెలిపారు. ఎన్నికలు పూర్తిగా బ్యాలెట్ పద్ధతిలో జరుగుతాయని, బ్యాలెట్ బాక్సులపై ఏజెంట్ల సమక్షంలో సీలువేయాలని, ప్రిసైడింగ్ అధికారి ప్రతి సమాచారాన్ని డైరీలో నమోదు చేయాలని తెలిపారు. పోలింగ్ సిబ్బందితోపాటు సూక్ష్మ పరిశీలకులు కూడా విధులు నిర్వహిస్తున్నారని, జిల్లాలో 17 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పోలింగ్ నిర్వహించే సిబ్బంది ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని, వారంలోగా ఇంకోసారి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి



పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, తహసీల్దారులు రామ్ మోహన్, రోహిత్, ప్రిసైడింగ్ అధికారులు, అదనపు డిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

### ఇందిరమ్మ ఇల్లు నమూనా

## నిర్మాణానికి భూమి పూజ

**తిర్యాణి ఫిబ్రవరి 10 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అర్హులకు ఇంద్రమ్మ ఇల్లు పథకంలో భాగంగా నమూనా ఇల్లు నిర్మాణానికి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని కాళీ స్థలంలో స్థానిక ఎంపీడీవో మల్లేష్, హౌసింగ్ డి ఈ వేణుగోపాల్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో నమూనా ఇల్లు నిర్మాణానికి భూమి పూజ ని ం ్ వ హి ా ం చ ్ డ ్ ం



జరుగుతుందని, త్వరలోనే ఇల్లు నిర్మాణం చేపట్టబోతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిెంటెంట్ శ్రీనివాస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 11 ఫిబ్రవరి 2025

### పరిసరాలను
## పరిశుభ్రంగా ఉంచుకోవాలి
### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

మొదటి పేజీ తరువాయి...

వార్డులో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు, మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజల సహకారం



అవసరమన్నారు. తడి, పొడి చెత్తను వేరుగా సేకరించి చెత్త బండ్లలో వేయాలని, పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందవచ్చునన్నారు. ఎప్పటికప్పుడు పిచ్చి మొక్కలు, పొదలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 9వ వార్డు సమీపంలో గల కుంటను కలెక్టర్ పరిశీలించి, మురికి నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో కుంట చుట్టూ మొక్కలు నాటి, సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. కుంటలో మురికి నీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందడం ద్వారా అనేక రకాల రోగాలు వ్యాపిస్తున్నాయని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

**కేజీబీవీ పాఠశాల సందర్శన**

సోమవారం మస్కాపూర్ కేజీబీవీ పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. కేజీబీవీ లోని వంటగది, సరుకుల నిల్వగది, విద్యార్థుల వసతి గృహాలను తనిఖీ చేశారు. కేజీబీవీ పరిసరాల్లో నిరంతరం పారిశుధ్యాన్ని కొనసాగించాలన్నారు. రాత్రి వేళలో సరైన లైటింగ్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల ఆవరణలో అందమైన మొక్కలను నాటాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. తరగతి గదిలో విద్యార్థులను పలు సబ్జెక్టు ల్లో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. విద్యార్థులు సమాధానాలు చెప్పడంతో విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో గణితం లెక్కలను చేయించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున సరైన సమయపాలన పాటిస్తూ విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ఎప్పటికప్పుడు చదవాల్సిన సిలబస్ పూర్తి చేసుకుంటూ మంచి ఫలితాలను సాధించాలన్నారు.



**ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు శ్రమదాన కార్యక్రమాలు చేపట్టాలి**

సత్తెనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో చేపట్టిన కార్యక్రమంలో అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొని పిచ్చి మొక్కల్ని తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. నేటి నుంచి ఈ నెల 15వ తేదీ వరకు జిల్లాలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులందరూ శ్రమదాన కార్యక్రమాలను చేపట్టి, కార్యాలయాలను, కార్యాలయ పరిసరాలను శుభ్రపరచుకోవాలన్నారు. నర్సరీని పరిశీలించి నర్సరీలో పెంచుతున్న మొక్కల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వన మహోత్సవంలో మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉంచాలన్నారు. నర్సరీ నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్ ను తనిఖీ చేశారు.వేరు వేరుగా జరిగిన కార్యక్రమాల్లో డీఈఓ పి.రామారావు, డిపిఓ శ్రీనివాస్, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తహసిల్దార్ సుజాత, సిపిఓ జీవరత్నం, ఎంపీడీవో సునీత, ఎంపీఓ రత్నాకర్, కేజీబీవీ ప్రధానోపాధ్యాయులు సునీత , విద్యార్థులు, ప్రజలు,అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

## నేతకాని, మాదిగ, బీసీ కులస్తులను అవమానపరిస్తే సహించేది లేదు

### - జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు

**మందమర్రి, సూర్య మేజర్ న్యూస్.**

నేతకాని, మాదిగ, బీసీ కులస్తులను అవమానపరిస్తే సహించేది లేదని నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు మాల సంఘం నాయకుడిని హెచ్చరించారు. సోమవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేతకానిలు అవగాహన లేనివారనీ, మాదిగలు రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని, బీసీలకు ఐక్యత లేదని, ఎప్పటికీ కూడ బీసీ లకు రాజ్యాధికారం దక్కదని కించపరిచే విధంగా బిసిలను, నేతకాని, మాదిగ కులస్తులను అవమానపరుస్తూ కులాల మధ్య రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడమే కాక ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడిన మాల సంఘం నాయకుడు పైడిమల్ల నర్సింగ్ పై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చెన్నూరు, బెల్లంపల్లి, అసెంబ్లీ నియోజక వర్గాలతో పాటు పెద్దపెల్లి పార్లమెంట్ వ్యాప్తంగా ఉన్న నేతకానిల ఓట్లతోనే ఎమ్మెల్యేలు, ఎంపీలు పదవులు పొందారని ఆయన గుర్తు చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మంద కృష్ణ మాదిగను, మాజీ ఎంపీ వెంకటేష్ నేతను, నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ లను విమర్శించే స్థాయి నీది కాదని ఆయన హితవు పలికారు. నేతకాని, మాదిగ, బీసీ కులాల పట్ల చేసిన అవమానపరిచేలా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగంగా బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని కులాలను



కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నేతకాని మహర్ సంక్షేమ సంఘం నాయకులు రాష్ట్ర అధికార ప్రతినిధి గొల్ల రాజమల్లు, రాష్ట్ర మహిళా ఉపాధ్యాయురాలు గోలేటి లక్ష్మి, రాష్ట్ర యువజన అధ్యక్షుడు అనపర్తి యువరాజ్, ప్రధాన కార్యదర్శి దుర్గం సంతోష్, మండల నాయకులు దుర్గం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

---

### ఘనంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలను నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 10 సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు పల్లెరాజు ఆధ్వర్యంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ 36వ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గడ్డం వంశీకృష్ణ తన తాత వెంకటస్వామి,తండ్రి వివేక్ అడుగుజాడల్లో నడుస్తూ.. పెద్దపల్లి



పార్లమెంటు నియోజకవర్గానికి కేంద్ర ప్రభుత్వ పథకాలైన అమృత్ 2.0 తాగు నీటి పథకం, ప్రయాణికుల సౌకర్యార్థం వందే భారత్ ఎక్స్ ప్రెస్ హాల్టింగ్, కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ నుంచి గత పది సంవత్సరాలలో పెండింగ్ ఉన్న పనులకు క్లియరెన్స్ చేయించి అభివృద్ధికి బాటలు వేస్తున్నరని తెలియచేశారు, ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. గౌరవ ఎంపీ విశాఖ ట్రస్ట్ ద్వారా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పలు సామజిక సేవ కార్యక్రమాలను ఉచితంగా చేయిస్తూ సమాజ శ్రేయస్సు కు కృషి చేస్తున్నారని, అలాగే యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, ఆర్థికంగా సహాయం చేస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని తెలిపారు. ఎంపీగా పార్లమెంట్ లో కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు జరిగిన తీవ్రంగా అన్యాయన్ని పార్లమెంట్ సాక్షిగా నిలదీస్తున్నారని గుర్తు చేసారు, ఈ కార్యక్రమం లో మాజీ చైర్ పర్సన్ జంగం కళ, నాయకులు గోపు రాజం, గోపతి బానేశ్, పలిగిరి కనకరాజు, మారపల్లి రాజయ్య , అఫ్జల్ లాడెన్, సంగ రవి, బత్తుల వేణు, అమృత కుమారస్వామి, కట్ల రమేష్, రామస్వామి, అక్కల లచ్చయ్య, కుర్మా మహేందర్, బోద్దుల ప్రేమ్ సాగర్, మిసా కుమార్, వెంకట్ రెడ్డి, మల్లేష్, నగేష్, మహిళ నాయకురాలు సునీత, శారద, పుష్ప, సృజన తదితరులు పాల్గొన్నారు.

---

### మెప్మా ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

**నిర్మల్ ఫిబ్రవరి 10, సూర్య మేజర్ న్యూస్**

నేటి నుంచి జిల్లాలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమాలు ఈనెల 15వ తేదీ వరకు అధికారులు నిర్వహించనున్నారు. ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా, ఈరోజు నిర్మల్ పట్టణంలోని 3 వ వార్డు రామ్ రావ్ బాగ్, 33వ వార్డు భాగ్యనగర్ కాలనీలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు.



ఈ సందర్భంగా మెప్మా సంఘాల మహిళలు రోడ్లపై చెత్తను తొలగించారు. పారిశుధ్య కార్మికులు మురికి కాలువల్లోని చెత్తను తొలగించి శుభ్రం చేశారు. మురికి కాలువల వెంబడి బ్లీచింగ్ పౌడర్ ని చల్లారు. ఆయా వార్డుల్లో పరిశుద్ధం పై ప్రజలకు అవగాహన కలిగే ర్యాలీలను నిర్వహించారు. వార్డు ప్రజలతో అధికారులు మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను వివరించారు. ఇండ్లలో తప్పనిసరిగా తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ప్రత్యేక అధికారి మోహన్ సింగ్, మెప్మా పీడీ సుభాష్, శానిటరీ ఇన్స్ పెక్టర్ దేవదాసు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

### అక్రమంగా తరలిస్తున్న
## పశువుల వాహనం పట్టివేత

**వాంకిడి ఫిబ్రవరి 10,సూర్య మేజర్ న్యూస్**

అక్రమంగా పశువులను తరలిస్తున్న ఓ వాహనాన్ని సోమవారం తెల్లవారుజామున పట్టుకున్నట్లు వాంకిడి ఎస్సై ప్రశాంత్ తెలిపారు.. వాంకిడి ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. వాంకిడి మండల కేంద్రంలోని టోల్ ప్లాజా సమీపంలో ఎస్సై ప్రశాంత్ పోలీస్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. అనుమతులు లేకుండా బులెరో పిక్ అప్



వాహనంలో (టిఎస్18టి 8369) మహారాష్ట్రలోని గడ్చాందూర్ వైపు నుంచి నిజామాబాద్ లోని నతాపూర్ మార్కెట్ లో విక్రయించేందుకు 10 ఆవులు,2 దుడలు మొత్తం 12 పశువులను తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు.వారి వద్ద పశువులకు సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోవడంతో, అక్రమంగా రవాణా చేస్తున్న డ్రైవర్ అమీన్ షేక్ (24) వ్యాపారి ఏ2 షారూక్ ఖాన్(31), గడ్ చందూర్,మహారాష్ట్రకు చెందిన ఇద్దరిపై కేసు నమోదు చేశారు. పట్టుకున్న పశువులను కాగజ్ నగర్ గోశాలకు తరలించినట్లు తెలిపారు

---

### అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలి.

**ఆదిలాబాద్:,(బేల,) ఫిబ్రవరి 10, మేజర్ సూర్య న్యూస్:**

మండల కేంద్రంలోని బురాన్ పూర్ శివారులోని 29/ఏ లో అక్రమ లేవట్లు వేసి విచ్చలవిడిగా భవనాలు, గుడిసెలు నిర్మిస్తున్నారని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడ శంకర్ పేర్కొన్నారు.ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అక్రమంగా వేసిన గుడిసెలను వెంటనే పంచాయతీ శాఖ వారు తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు నందు కుమార్, సోనే రావ్, అడ సంతోష్ ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ రహదారి ఏర్పాటులో

# అర్హత గల బాధితులకు పరిహారం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :

మంచిర్యాల-వరంగల్-ఖమ్మం- విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన బాధితులకు పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన బాధితుల వివరాలను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు



నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముస్సిపాలిటీలలో పన్ను వసూలు

# త్వరిత గతిన పూర్తిచేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.

నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 10, సూర్య మేజర్ న్యూస్

మున్సిపాలిటీలలో పన్ను వసూలును త్వరిత గతిన పూర్తిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపల్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్, ఖానాపూర్, భైంసా మున్సిపాలిటీలలో ఆస్తి, వాణిజ్య, నీటి, వ్యాపార ప్రకటనల పన్నుల వసూలును వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. పన్ను వసూలు లక్ష్యం, ఇప్పటి వరకు పూర్తి చేసిన వసూలు వివరాలను మునిసిపాలిటీల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధిక మొత్తంలో పన్ను చెల్లించని వారి జాబితాను సిద్ధం చేసి, నోటీసులను జారీ చేయాలన్నారు. ప్రభుత్వ వాణిజ్య సముదాయాల అద్దెలు వసూలు చేయాలన్నారు. వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీల పరిధిలో పెంచుతున్న నర్సరీలకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పట్టణాల్లో అనుమతి లేకుండా ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే జరిమానాలు విధించాలని, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలనుకున్న వారు ముందస్తుగా మున్సిపల్ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో నిర్మల్, ఖానాపూర్, భైంసా ల మున్సిపల్ కమిషనర్ లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్ లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు,డిఈ లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది

- నిరుద్యోగ యువత పక్షాన ఎన్నో పోరాటాలు చేసిన ఘనత బీజేపీ పార్టీది - బీజేపీ నాయకులు రఘునాథ్ వెరబెల్లి

మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 10,సూర్య మేజర్ న్యూస్ :

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో సోమవారం బీజేపీ నాయకులు రఘునాథ్ వెరబెల్లి పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగ యువతను, ఉపాధ్యాయులను మోసం చేస్తే,ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత 14 నెలల నుండి యువతను,నిరుద్యోగులను, ఉపాధ్యాయులను మోసం చేస్తుందని విమర్శించారు.ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులను, కూలీ రైతులను,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు అందించక పేద ప్రజలను,2 లక్షల ఉద్యోగాలు,నిరుద్యోగ భృతి



పేరుతో యువతను,అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు.అటు ప్రభుత్వ ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు,పీఆర్సీ అందించకుండా ఇటు ఉద్యోగులను, ఉపాధ్యాయులను కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన జి.ఓ 317 కు వ్యతిరేకంగా ఉపాధ్యాయుల తరపున పోరాటం చేసిన పార్టీ బిజెపి మాత్రమే అని గుర్తు చేశారు.317 జి.ఓ పై పోరాడి అప్పటి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ జైలుకు కూడా వెళ్లారని గుర్తుచేశారు.అదే విధంగా నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని, నిరుద్యోగ యువత పక్షాన ఎన్నో పోరాటాలు చేసిన ఘనత బీజేపీ పార్టీదే అని అన్నారు. ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు,నిరుద్యోగ యువతకు అండగా ఉండి వారి తరపున పోరాటం చేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని అన్నారు.రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ,బిఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు అయ్యి బీజేపీ పార్టీ అభ్యర్థులను ఓడగొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని,వచ్చే పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల కుట్రలు తిప్పికొట్టి బీజేపీ అభ్యర్థులకు భారీ మెజారిటీతో గెలిపించాలని,అన్ని విధాలుగా పట్టభద్రులకు,నిరుద్యోగ యువతకు, ఉపాధ్యాయులకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుర్గం అశోక్,పత్తి వెంకట కృష్ణ,ఎనగందుల కృష్ణ మూర్తి,బియ్యాల సతీష్ రావు,జోగుల శ్రీదేవి,మాధవరపు వెంకట రమణ రావు,అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్,గడ్డం స్వామి రెడ్డి,కర్రె లచ్చన్న, బొద్దున మల్లేష్,గాదె శ్రీనివాస్,బింగి ప్రవీణ్, మెరెడిగొండ శ్రీనివాస్,మెట్టుపల్లి జయరామ రావు,కర్రె చక్రవర్తి,ఆర్నకొండ శ్రీనివాస్, రావణవేణి శ్రీనివాస్,నాగుల రాజన్న, దేవరకొండ వెంకన్న,కొండ వెంకటేష్,చిరంజీవి, చల్లా విక్రమ్,సదయ్య,దుర్గా ప్రసాద్,తరుణ్ సింగ్,కట్కూరి తిరుపతి,ఎల్కపల్లి పవన్, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో రాణించాలి

ఆదిలాబాద్(,బేల), ఫిబ్రవరి 10, మేజర్ సూర్య న్యూస్:

గ్రామీణ స్థాయిలో ప్రతిభ ఉన్న గుర్తింపు లేని క్రీడాకారులు ఎందరో ఉన్నారని వారు అవకాశాలు వచ్చినప్పుడు క్రీడల్లో రాణించాలని బేల ఎస్పై దివ్యభారతి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని దహెగావ్ గ్రామంలో తిరంగా క్రికెట్ టోర్నమెంట్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆరోగ్యం,మానసిక ఉల్లాసం, శారీరకధారుడ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాందాస్ నాక్లే,మాజీ సర్పంచ్ రూప్ రావు,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రూపేష్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ వామన్ వాంఖడే,కన్య రాజు,బోక్రే శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

బోథ్, ఫిబ్రవరి 10,సూర్య మేజర్ న్యూస్

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ వెంకటేశ్వర్రావ్ అన్నారు. సోమవారం బోథ్ మండల కేంద్రంలోని



మోడల్ స్కూల్లో మాదక ద్రవ్యాల నిర్మూలన, షీ టీమ్, మూఢనమ్మకాల పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ

## చెడు వ్యసానాలకు దూరంగా ఉండాలి

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఉన్నతమైన జీవితాన్ని నిర్మించుకోవాలన్నారు.మత్తు యువతను శారీరకంగా, మానసికంగా బలహీనులను చేస్తుందని అన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని సూచించారు.మత్తు పదార్థాలకు యువత బానిసై దొంగతనాలకు, దోపిడీలకు పాల్పడుతు సమాజానికి ఒక చిదాపురుగుల తయారుకావద్దని హితావు పలికారు. మత్తుకు బానిసైనా వారివల్ల ఇటు కన్నా తల్లీ తండ్రులకు, సమాజానికి ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు.

## మూఢనమ్మకలు

యువకులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని సీఐ అన్నారు. ఎవరైనా ఒక విషయం చెబితే దాంట్లో శాస్త్రీయత ఎంత అనేదానిపై యువకులు ఒకసారి ఆలోచించుకోవాలని హితావు పలికారు. ఆధ్యాత్మికత అనేది మనిషిని మానసికంగా బలవంతులని చేస్తుంది తప్ప మూరు?ల్ని బలహీనులని చేయదాని అన్నారు, యువత నేటి సమాజంలో గల బల నమ్మకాలకు మూఢనమ్మకాలకు ఉన్న తేడాను గుర్తించాలని తెలియజేశారు.

## ఆడపిల్లల భద్రత

నేటి సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న దాడులను మోసాలను, అందరం ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఏకాంత ప్రదేశాలలో తిరుగవద్దని, తమకు జరిగే అన్యాయాల పట్ల మౌనంగా ఉండవద్దని కచ్చితంగా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయాలని, మహిళలు ఇతర మహిళలకు జరిగిన అన్యాయాన్ని ప్రతిఘటించాలని అన్నారు.అభయ్, శక్తి, హాక్ ఐ వంటి అప్ ల సాంకేతికతను నేటి ఆడపిల్లలు ఉపయోగించుకోవాలని తమను తాము రక్షించుకోవాలని తెలిపారు.పోలీస్ కళాబృందం వారు నాటికలు ప్రదర్శించడం ద్వారా యువతలో అవగాహన కల్పించడానికి ఎంతగానో కృషి చేశారు.వారి నాటికలను చూసిన సిఐ వెంకటేశ్వర్రావు ఎంతగానో వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బేలలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

ఆదిలాబా:ద్ (బేల)ఫిబ్రవరి 10, మేజర్ సూర్య న్యూస్:

విశ్వ సృష్టికర్త భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలను సోమవారం బేల మండల కేంద్రంలో మరాఠీ వడ్రంగి కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘ భవనం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు హాజరై విశ్వకర్మ చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ప్రపంచ నిర్మాణంలో విశ్వకర్మ పాత్ర ఎ నలేదని వక్తలు పేర్కొన్నారు. కులస్తులందరు ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించుకోవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి సతీమణి కందిమౌనా రెడ్డి, పాయల్ ఫౌండేషన్ చైర్మన్ పాయల్ శరత్, మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి, ఎస్సై దివ్యభారతి, మాజీ ఎంపీపీ కుంట రఘుకుల్ రెడ్డి మాజీ సర్పంచ్లు మాస్కె తేజ రావు, దేవన్న, బిజెపి మండల అధ్యక్షులు ఇంద్రశేఖర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ గుండవార్, యూత్ కాంగ్రెస్ నేత రూపేష్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘం జిల్లా అధ్యక్షుడు జె.సంతోష్, మండల అధ్యక్షుడు అభయ్,వెంకటి,విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణకే ఆసిఫాబాద్ లో కార్డెన్ సర్చ్

### - ఆసిఫాబాద్ సిఐ రవీందర్

**ఆసిఫాబాద్ , సూర్య మేజర్ న్యూస్**

నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్ చేపడుతున్నామని ఆసిఫాబాద్ సిఐ రవీందర్ పేర్కొన్నారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి



శ్రీనివాస రావు, జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర రావు, ఆసిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్ అదేశాల మేరకు ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని ఆర్ ఆర్ కాలనీలో కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ రవీందర్ మాట్లాడుతూ.. ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని ఆర్ ఆర్ కాలనీలోని ఇంటింటికి తనిఖీలు చేపట్టగా, సరైన ధ్రువపత్రాలు లేని



82 ద్విచక్ర వాహనాలు,4 ఆటోలు, ఒక కారును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా తనిఖీలు నిర్వహించి, నేరాల నియంత్రణకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్డెన్ సెర్చ్లో ఒక సిఐ,4 గురు ఎస్సైలతో పాటు 60 మంది పోలీస్ సిబ్బందితో తనిఖీలు చేశామన్నారు.

వాగుపై అడ్డంగా పోసిన కట్టలను తొలగించండి

బోథ్, ఫిబ్రవరి 10,సూర్య మేజర్ న్యూస్

సోనాలా మండల కేంద్రంలో ని రైతులు ఎమ్మార్వో మల్లేష్ కు తమకు న్యాయం జరిగేలా చూడాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతు చింతల బోరి గొల్లపూర్ చెరువుల నుండి వాగుల ద్వారా వచ్చే నీటిని దిగువకు రాకుండా పెద్ద పెద్ద కట్టలు వేయడం వల్ల దిగువ ప్రాంతానికి నీరు రాక పంటలు ఎండిపోతున్నాయని, భూగర్భజలాలు అడగంటు తున్నాయని తమ ఆవేదనను తెలిపారు.తమ ప్రాంతంలోని పశువులకు కూడా త్రాగడానికి నీరు లేకుండా పోతుందని, కాబట్టి చేసి తమకు న్యాయం చేయాలని తహసీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది తెలిపారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరయిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్

### - వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదాంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**భీంపూర్, ఫిబ్రవరి 10,సూర్య మేజర్ న్యూస్**

భీంపూర్ మండలంలోని పిప్పలకోటి గ్రామంలో జరుగుతున్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి వారి ఆశీర్వాదాంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు.భక్తి మార్గంలో నడుచుకుంటున్న గ్రామస్తులను అభినందించారు.

ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ సోదరి కూతురు లీన ఆదిలాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, మాజీ ఎంపిపిలు తుల శ్రీనివాస్, రాథోడ్ సజన్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు తిరుమల్ గౌడ్, శ్రీరామ్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ పుట్టిన రోజున మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించండి

### - రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు కాసర్ల శ్రీనివాస్

**మందమర్రి, ఫిబ్రవరి 10, సూర్య మేజర్ న్యూస్.**

మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టిన రోజును పురస్కరించుకొని ఈ నెల 17న జిల్లా వ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్ మెంట్ కమిటీ సభ్యులు కాసర్ల శ్రీనివాస్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ను కోరారు. జిల్లాలోని తలసేమియా సికిల్ సెల్ రక్త క్షీణిత జబ్బు వారి కొరకు ఈ నెల 17న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని సోమవారం బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ను లేఖ ద్వారా కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలకు చెందిన తలసేమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు 800 మంది చిన్నారులు ఉన్నారని, వీరందరికీ ప్రతి 15 రోజులకు ఒకసారి జీవితంతం రక్తం అందించాల్సి ఉంటుందని, వీరంతా మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో వైద్యం పొందుతున్నారన్నారని తెలిపారు. వ్యాధిగ్రస్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మెగా రక్తదాన శిబిరం నిర్వహించి వ్యాధి గ్రస్తులకు అండగా ఉండి వారికి ప్రాణబిక్ష పెట్టాలని కోరుతూ లేఖ రాశారు.

## ఆర్ టి సి బస్సు అజాగ్రత్తగా నడిపిన డ్రైవర్ పై కేసు నమోదు

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 10,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్టిసి బస్సు స్టాండ్లో డ్రైవర్ అజాగ్రత్త వల్ల ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి.స్థానిక ఎస్ ఐ కిరణ్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం మంచిర్యాల బస్టాండ్లో చెన్నూర్కు వెళ్ళడానికి చెన్నూర్ లక్ష్మణ్ అనే వ్యక్తి బస్సు కోసం వేచి చూస్తుండగా టీ ఎస్ 19 టి ఏ - 6336 గల బస్సు ను డ్రైవర్ ఎండీ జిలాని బస్సును అజాగ్రత్తగా,నిర్లక్ష్యంగా నడపడం తో లక్ష్మణ్ కి రెండు కాళ్ళకి గాయాలు కు కాగా,చికిత్స కోసం ఎంజిఎం హాస్పిటల్ కి తరలించి,డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కు సన్నద్ధం

**తిర్యాణి ఫిబ్రవరి10 సూర్య మేజర్ న్యూస్**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా సోమవారం రోజున



స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని ఏడు ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ఓటర్ లిస్టును అధికారులు ప్రదర్శించారు సందర్భంగా ఎంపీడీవో మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 7 ఎంపిటిసి స్థానాలకు సంబంధించిన ఓటర్ లిస్టును ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ను నోటీస్ బోర్డుపై ప్రచురణ

**కాసిపేట,ఫిబ్రవరి 10, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో 2 వ సాధారణ ఎన్నికల సందర్భంగా ఎంపీటీసీ/ జడ్పీటిసి ఎన్నికలు పురస్కరించుకొని ఎంపీటీసీల వారిగా ఓటర్ల జాబితాను నోటీస్ బోర్డుపై ప్రచురించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్, ఎంపీఓ షేక్ సప్దర్ ఆలీ, సీనియర్ సహాయకులు లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యూపీవీసీ షాపును ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే

**ఇచ్చోడ ఫిబ్రవరి 10 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివ శంకర్ యూపీవీసీ ప్రవేటు షాపు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరయిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్కి షాపు యజమాని కుటుంబ సభ్యులతో కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మందమర్రిలో ఘనంగా

## ఎంపీ వంశీకృష్ణ జన్మదిన వేడుకలు

**మందమర్రి, ఫిబ్రవరి 10, సూర్య మేజర్ న్యూస్.**

నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని, పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తూ పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ కృష్ణ పుట్టిన రోజు వేడుకలను మందమర్రి పట్టణంలో ఘనంగా



నిర్వహించారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను సంబరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకులు సొత్కు సుదర్శన్ లు మాట్లాడుతూ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి వారసుడిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి వారి ఆశయాలను కొనసాగిస్తూ, పెద్దపల్లి పార్లమెంటు, చెన్నూరు నియోజకవర్గంలో దాదాపు 100 కోట్ల అభివృద్ధి చేపట్టిన గడ్డం వంశీకృష్ణని చెన్నూరు ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ ఎస్ ప్రభాకర్ రావు, పుల్లూరి లక్ష్మణ్, పైడిమల్ల నర్సింగ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గడ్డం రజిని, పట్టణ ఉపాధ్యక్షులు కనకం రాజు, మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్, మంద తిరుమల్ రెడ్డి, మంకు రమేష్, ఎండి సుకుర్, మహంత్ అర్జున్, ఎర్ర రాజు, వడ్లూరి సునీల్ కుమార్, బుర్ర ఆంజనేయులు గౌడ్, ఉదయ్ అంకం రాజకుమార్, నామిని ముత్తయ్య, బండి శంకర్ గౌడ్, రెడ్డి ఐలయ్య, సురేందర్, రాయబారపు కిరణ్, శ్రీనివాస్, ముదారపు శేఖర్, తుంగ పిండి విజయ్, వీరన్న, లక్ష్మణ్, ఎండి ఇసాక్, ఎండి జావిద్ ఖాన్, గట్ల సారంగపాణి, మహిళా నాయకురాలు పోచంపల్లి లక్ష్మి, కవిత, గోలేటి లక్ష్మి, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతి పాఠశాల విద్యార్థులకు పరీక్షలపై అవగాహన

**భైంసా టౌన్,ఫిబ్రవరి 08,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ సుభద్రనిలయం,పులేనగర్ పాఠశాలలో సోమవారం శ్రీ సరస్వతీ



విద్యాపీఠం అదిలాబాద్ విభాగ్ విద్వత్ సమితి కన్వీనర్ కడర్ల రవీందర్ స్కూల్ అసిస్టెంట్ ఇన్ ఇంగ్లీష్ అండ్ బుక్స్ రైటర్,పేపర్ ప్యాటర్న్ అబ్జర్వర్ పదవ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్ తో పాటు ఇంగ్లీష్ గ్రామర్, పేపర్ ప్యాటర్న్,పరీక్షల్లో పాటించాల్సిన మెలకువలు గురించి విద్యార్థులకు కాలాంశం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారికి అకాడమిక్ ఇంచార్జ్ ఎస్.పోతన్న,శిరోమణి మాతాజీ,పాఠశాల ప్రబంధకారిని కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## చెరువులో దూకిన మహిళ..కాపాడిన పోలీసులు

**లోకేశ్వరం,ఫిబ్రవరి 08,సూర్య మేజర్ న్యూస్**

ఆత్మహత్యకు ప్రయత్నించిన వివాహితను పోలీసులు కాపాడిన ఘటన లోకేశ్వరం మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి.లోకేశ్వరం మండలం లక్ష్మీనగర్ తండాకు చెందిన సురేఖ(28) మొబైల్ ఫోన్ రిపేర్ చేయించాలని భర్తను రూ.1500 అడగగా తనకు బైక్ రిపేర్ కోసం అవసరం ఉందని చెప్పారు.దీంతో మనస్తాపం చెందిన ఆమె మండల కేంద్రంలోని చెరువులో సాయంత్రం దూకి ఆత్మహత్యకు ప్రయత్నించగా జాలర్ల సహాయంతో బ్లూ కోట్ సిబ్బంది కాపాడారు.